

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 240 ఆదివారం 30 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

## ఖర్గే సభా వేదికను శుద్ధి చేయడం నేరమే



- వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి: రాహుల్ డిమాండ్
- ఖర్గే సభా వేదికను శుద్ధి చేయడంపై రాహుల్ ఆగ్రహం
- బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టాలని డిమాండ్
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ వైఖరి అంటరానితనానికి మరో రూపం

## ఎల్ఓసీ వద్ద పాక్ డ్రోన్ కలకలం



- సరిహద్దు వెంబడి బలగాల ముమ్మర గాలింపు
- మెంధర్ సెక్టార్‌లోని బాలాకోట్ ప్రాంతంలో డ్రోన్ గుర్తింపు
- సరిహద్దు దాటి పాక్ వైపు వెళ్లినట్లు అధికారుల వెల్లడి
- అనుమానాస్పద కదలికలపై ఉధంపూర్, కతువా, రాజౌరిలోనూ సెర్చ్ ఆపరేషన్లు



## మహా విధ్వంసం

- ప్రళయం మిగిల్చిన విషాదం
- సర్వం కోల్పోయి, గల్లంతైన ఆప్తుల కోసం అన్వేషిస్తున్న నేపాల్‌లోని కుటుంబాలు
- నేపాల్ ఆకస్మిక వరదలు
- 600 దాటిన మృతుల సంఖ్య
- శవాల ఫొటోల వద్ద కుటుంబాల రోదనలు
- మరోవైపు ఆసుపత్రుల వెలుపల, చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వివరాలను చూసేందుకు కుటుంబాలు బారులు తీరుతున్నాయి

# గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్లు



- మీ హెల్త్ మీ ఫోన్‌లోనే
- గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రభుత్వానిది
- అల్లూరి జిల్లా అరకులోయ మండలంలో సీఎం చంద్రబాబు పర్యటన
- గన్నెలలో 10 ఆరోగ్య రథాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఏజెన్సీలో సంజీవని కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం

**అమరావతి**

ఏజెన్సీ ప్రాంతానికి వస్తే కొత్త శక్తి, ఉత్సాహం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అల్లూరు జిల్లా అరకులోయ మండలం గన్నెలలో 10 ఆరోగ్య రథాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఏజెన్సీలో సంజీవని కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అరకులోయ మండలం గన్నెలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడు తూ అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చామన్నారు. ఆ రోజుల్లోనే ఆయుర్వేద వైద్యం గిరిజనులకు అందించిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని గుర్తు చేశారు. ఆయన సేవలకు గుర్తుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టామని స్పష్టం చేశారు. "సంజీవని" యాప్ ఓ గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. మీకు అనారోగ్యం వస్తే విశాఖ, పాడేరు వెళ్లాల్సి - మిగతా3లో



## మరో నాలుగు లక్షల కొత్త ఇళ్లు మంజూరు

- మరో 10 రోజుల్లో పూర్తి కానున్న ప్రక్రియ
- కొత్తగా 4 లక్షల గ్రామీణ ఇళ్లు
- వారం, పది రోజుల్లో మంజూరుకు అవకాశం
- పీఎంఏవై 2.0 కింద ఇచ్చేందుకు కేంద్రం సుముఖం

## బర్డ్‌ఫ్లూ వ్యాప్తిపై డబ్ల్యూహెచ్ఓ అలర్ట్



- భారత్ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచన
- భారత్‌లో పెరుగుతున్న స్వైన్‌ఫ్లూ వ్యాప్తి
- అంతలోనే బర్డ్‌ఫ్లూ అలర్ట్ ఇచ్చిన ప్రపంచ ఆరోగ్య సంస్థ
- భారత్ వన్ హెల్త్ విధానాన్ని బలోపేతం చేయాలని సూచించిన ఆరోగ్య నిపుణులు

## ఎంబీబీఎస్, బీడీఎస్ ఫీజులు 10 శాతం పెంపు



- వైద్య విద్య కోర్సులకు ప్రైవేట్ అన్ ఎయిడెడ్ కళాశాలలో వసూలు చేయాల్సిన ఫీజులను ప్రకటించిన ప్రభుత్వం
- సూపర్ స్పెషాలిటీ కోర్సులకు 15 శాతం ఫీజు పెంపుదల చేస్తున్నట్టు ఉత్తర్వులు
- వైద్యవిద్య కోర్సుల ఫీజులు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం
- కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి నోటిఫికేషన్

**అమరావతి**

రాష్ట్రంలో వైద్య విద్య కోర్సులకు ప్రైవేట్ అన్ ఎయిడెడ్ కళాశాలలో వసూలు చేయాల్సిన ఫీజులను ప్రభుత్వం ప్రకటించింది. తొలి విడత కౌన్సెలింగ్ నిర్వహణకు దీనితో మార్గం సుగమమైంది. గతేడాదితో పోలిస్తే ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులకు 10 శాతం, పీజీ మెడికల్ కోర్సులకు 15 శాతం, సూపర్ స్పెషాలిటీ కోర్సులకు 15 శాతం పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈమేరకు రాష్ట్ర వైద్యా రోగ్య శాఖ కార్యదర్శి వీరపాండ్యన్ ఆదేశాలి చ్చారు. రాష్ట్రంలో వైద్య విద్య కోర్సులకు ప్రైవేట్ కళాశాలల్లో ఫీజులను నిర్ణయించారు. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులకు గతేడాది కంటే 10 శాతం, పీజీ కోర్సులకు, సూపర్ స్పెషాలిటీ కోర్సులకు 15 శాతం ఫీజు పెంపుదల చేస్తున్నట్టు ఉత్తర్వులు వెలువరిం చారు. ఎంబీబీఎస్ కన్వీనర్ - మిగతా3లో



## హిమాలయాల్లో 'మంచు' ముప్పు

- భారత్‌లో 195 హైరిస్క్ సరస్సులు
- బద్దలైతే జలప్రళయమే!
- హిమాలయాల్లో 7,500 హిమానీనద సరస్సులు
- భారత్‌లో 195 సరస్సులు అత్యంత ప్రమాదకరంగా గుర్తింపు
- సిక్కింలోనే 25 హైరిస్క్ సరస్సులు
- గంగా పరివాహక ప్రాంతంలో 4,700 సరస్సులు

# ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొనేలా..

- పిల్లల చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలి
- అమరావతి ఛాంపియన్ షిప్ ముగింపు కార్యక్రమం
- వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు
- విజేతలకు నగదు బహుమతిని అందజేసిన ప్రముఖులు



**అమరావతి**

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం శ్రీనివాస ఆడిటోరియంలో శాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్-2026 రాష్ట్రస్థాయి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర నలు మూలల నుంచి వచ్చిన క్రీడాకారుల సందడితో ఆడిటోరియం క్రీడా సంబరాలను తలపించింది. విజేతలకు నగదు బహుమ తులు, ప్రోత్సాహకాలు అందజేయడంతో పాటు జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటాలకు నివాళులర్పించారు. రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్‌లో విజేతలైన క్రీడాకారులకు - మిగతా3లో

# మరో నాలుగు లక్షల కొత్త ఇళ్లు మంజూరు

రాష్ట్రంలోని ఇళ్లు లేని గ్రామీణ పేదలకు కూటమి ప్రభుత్వం త్వరలో శుభవార్త అందించనుంది. రాబోయే వారం లేదా పది రోజుల్లో 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎమ్?ఏవై) గ్రామీణ-2.0' పథకం కింద కేంద్రం రాష్ట్రానికి మరో 4 లక్షల కొత్త ఇళ్లను మంజూరు చేసే అవకాశం ఉంది. రాష్ట్ర అధికారులు ఇప్పటికే అర్హులైన లబ్ధిదారుల వివరాలను కేంద్రానికి సమర్పించారు. దీనిపై కేంద్ర గృహనిర్మాణ శాఖ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. పీఎమ్?ఏవై-2.0 కింద రాష్ట్రానికి ఇప్పటికే 77,000 ఇళ్లు మంజూరయ్యాయి. అదనంగా మరో 4 లక్షల ఇళ్లను కేంద్రం మంజూరు చేసిన తర్వాత, మొత్తం కేటాయించిన ఇళ్లను జిల్లాల వారీగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు.



**రాష్ట్ర ప్రభుత్వ చొరవతో**

'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్)-1.0' పథకం కింద రాష్ట్రానికి సుమారు 19 లక్షల ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 2024కు ముందు మంజూరైన 3.71 లక్షల ఇళ్ల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదని కేంద్రం గుర్తించింది. ఇవి కాకుండా, మరో 4 లక్షల ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను కేటాయించడం వల్ల, చాలా మంది ఇళ్లు నిర్మించుకోవడానికి వెనుకాడుతూ వచ్చారు. లక్షలాది ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో, కొత్త ఇళ్లను మంజూరు చేయడానికి ముందు పాత ఇళ్ల నిర్మాణం పూర్తయినట్లు నిర్ధారించే నివేదిక అవసరమని కేంద్రం పట్టుబట్టింది

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కొత్త ఇళ్ల మంజూరుకు ఈ సమస్య ప్రధాన అడ్డంకిగా మారింది. ఫలితంగా మొదటి దశలో కేవలం 77,000 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయి. అయితే రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలు సుమారు 9 లక్షల మంది ఉన్నందున, కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని వారికి ఇళ్ల కేటాయింపులు సాధించేందుకు కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరిపింది. దీని ఫలితంగా, కేంద్రం తన వద్ద ఉన్న 25 లక్షల ఇళ్ల 'బఫర్ స్టాక్' (అదనపు నిల్వ) నుంచి 4 లక్షల ఇళ్లను విడుదల చేయడానికి అంగీకరించినట్లు సమాచారం.

**లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు:**

"వైఎస్సార్సీపీ ప్రభుత్వం అస్తవ్యస్త స్థితిలో వదిలేసిన గృహనిర్మాణ లేఅవుట్లను నివాసయోగ్యంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి తెలిపారు. ఈ పనులకు అవసరమైన నిధుల అంచనాలను సిద్ధం చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించిందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. లేఅవుట్లలో ఇంకా గృహ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల వివరాలను సేకరించాలని అసిస్టెంట్ ఇంజనీర్లను ఆయన ఆదేశించారు. 'పీఎం -జన్‌మన్' పథకం కింద ఆదివాసీల కోసం మంజూరైన 43,592 ఇళ్ల నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు, అలాగే ఈ పనిని పర్యవేక్షించేందుకు తొమ్మిది జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు' నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు, అలాగే ఈ పనిని పర్యవేక్షించేందుకు తొమ్మిది జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని

# స్థానిక పోరుకు జనసేన సిద్ధం

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో స్థానిక సంస్థల ఎన్నికల వేడి క్రమంగా రాజుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన చారిత్రాత్మక విజయంతో అధికారంలోకి వచ్చిన జనసేన పార్టీ, రాబోయే స్థానిక పోరులోనూ అదే ఊపును కొనసాగించడమే లక్ష్యంగా కీలక కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగానే శుక్రవారం సాయంత్రం కీలక ఆత్మీయ సమావేశం నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. క్షేత్రస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల వ్యూహాలకు పదును పెట్టడమే ఈ భేటీ ప్రధాన ఉద్దేశం. ఈ విస్తృత స్థాయి సమావేశానికి జనసేన ప్రజాప్రతి నిధులు, కీలక నేతలు హాజరుకానున్నారు. పార్టీకి చెందిన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు , శాసనసభ్యులు , ఎమ్మెల్సీలతో పాటు వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా ఎంపికైన నేతలకు పిలుపునిచ్చారు. వీటితో పాటు గత కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన సీనియర్లకు సముచిత ప్రాధాన్యం ఇస్తూ.. 2019 సార్వత్రిక ఎన్నికలు, 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసిన మాజీ అభ్యర్థులకు ప్రత్యేక ఆహ్వానాలు పంపారు. ఈ వేదికగా స్థానిక సంస్థల ఎన్నికల విధివిధానాలు, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై రూపొందించిన 14 మంది సభ్యుల ప్రత్యేక కమిటీ సమగ్రంగా చర్చించనుంది. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్దేశించిన మార్గదర్శకాలను, ఆయన సందేశాన్ని పార్టీ పీఏసీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ నేతలకు కూలంకషంగా వివరించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమి తరఫున సీట్ల సర్దుబాటు, అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలు మరియు క్షేత్రస్థాయి సమన్వయంపై నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ నిలబడి పోరాడిన కేడర్‌కు స్థానిక సంస్థల్లో ప్రాధాన్యం కల్పించడంపై ఈ సమావేశంలో ప్రాథమిక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. గల్లీ స్థాయి నుంచి క్షేత్రస్థాయి నాయకత్వాన్ని రీచార్జ్ చేస్తూ, గ్రామ పంచాయతీ నుంచి జిల్లా పరిషత్, మున్సిపల్ పీఠాల వరకు విజయం సాధించడమే లక్ష్యంగా జనసేన వ్యూహరచన చేస్తోంది. పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అభ్యర్థులను ఖరారు చేయడంపై ఈ ఆత్మీయ సమావేశం ఒక దిక్సూచిలా మారబోతోంది. జనసేన 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో గత ఎన్నికల్లో గెలిచింది. అయితే ఈసారి మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో పట్టున్న ప్రాంతాలను ఎంచుకోవాలని జనసేన భావిస్తుంది. అందుకు అవసరమైతే టీడీపీపై వత్తిడి కొంత పెంచి ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పవన్ కళ్యాణ్ వీరమహిళలు, జనసైనికులకు సంతృప్తి కలిగేలా వాటా ఉంటుందని, అదే సమయంలో కూటమి మధ్య మిత్రత్వాన్ని కొనసాగిస్తూనే అవసరమైన సీట్లను సాధించడం కోసం పట్టుబడతామని చెప్పింది. అయితే చూచాయగా అందిన సమాచారం మేరకు జనసేన ఏపీలోని పదహారు కార్పొరేషన్లలో ఐదింటిలో పోటీ చేయాలని భావిస్తుంది. ఇప్పటికే దీనిపై ఒక అభిప్రాయానికి వచ్చిన జనసేన కార్పొ రేషన్ లలో తాము పోటీ చేసే స్థానాల విషయంలో క్లారిటీకి వచ్చినట్లు ఉందని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, కాకినాడ, తిరుపతి, ఒంగోలు,. ఏలూరు కార్పొరేషన్లనలో మేయర్ పదవిని జనసేన కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే మొత్తం పదహారు కార్పొరేషన్లలో ఐదు అంటే ఎక్కువేనని టీడీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. విజయవాడ కార్పొరేషన్ ను వదులుకునేందుకు టీడీపీ సిద్ధంగా ఉండదు. అలాగే ఏలూరు కార్పొరేషన్ విషయంలోనూ టీడీపీ పట్టుబట్టే అవకాశముంది. ఇక తిరుపతి విషయంలో గత శాసనసభ ఎన్నికల్లో అసెంబ్లీ స్థానం కేటాయించాం కాబట్టి ఈ సారి మేయర్ స్థానం తమకు ఇవ్వాలని జనసేన ముందు టీడీపీ కొంత ప్రతిపాదన పెట్టే అవకాశముంది. ఇక కాకినాడ కార్పొరేషన్ లో ఎటువంటి ఇబ్బందులు లేవు. అలాగే ఒంగోలు కార్పొరేషన్ ను కూడా టీడీపీ వదులుకునేందుకు సిద్ధపడకపోవచ్చు. అక్కడ పట్టు పోకుండా ఉండాలంటే కార్పొరేషన్ తమ గ్రిప్ లో ఉంచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ పట్టుబట్టవచ్చు. ఇవి కాకుండా మిగిలిన చోటా చోటా కార్పొరేషన్లకు ఇచ్చేందుకు టీడీపీ సిద్ధపడవచ్చు. ఐదు కార్పొరేషన్లకు మూడు కార్పొరేషన్లు జనసేనకు కేటాయించే అవకాశాలున్నాయి. ఉత్తరాంధ్రలోనూ, రాయలసీమలోనూ కొన్ని చోట్ల కేటాయించే ఛాన్స్ ఉంది. అంతే తప్ప తమకు బలం ఉన్న స్థానాలను పొత్తులో భాగంగా వదులుకోకూడదన్న అభిప్రాయం కూడా టీడీపీ నేతల్లో ఉంది. ఐదు కార్పొరేషన్లు అడిగితే మూడు ఇస్తారన్నది జనసేన వ్యూహం కావచ్చు. అదే జరిగితే జనసేన కోరినవి కాకుండా దాని బలం అంచనా వేసి కాకినాడతో పాటు మరొక రెండు కార్పొరేషన్లు కోరే అవకాశముందని తెలిసింది. మొత్తం మీద జనసేన మాత్రం కొంత స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగానే స్థానాలను కోరాలని భావిస్తుంది. జనసేనఐదు కార్పొరేషన్లను తీసుకోగలిగితే 31.25 శాతం షేరింగ్ అవుతుంది. మరొకవైపు పవన్ కళ్యాణ్ పై జనసైనికుల నుంచి కూడా ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో జనసేన ఏ రకంగా సీట్ల షేర్ సాధిస్తుందన్నది ఇప్పుడు అందరిలోనూ ఉత్కంఠ నెలొకొంది. శాతం షేరింగ్ అవుతుంది. మరొకవైపు పవన్ కళ్యాణ్ పై జనసైనికుల నుంచి కూడా ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో జనసేన ఏ రకంగా సీట్ల షేర్ సాధిస్తుందన్నది ఇప్పుడు అందరిలోనూ ఉత్కంఠ నెలొకొంది.



# అనిల్ లో నిర్వేదం..



**నెల్లూరు :** పదవి ఉన్నా లేకపోయినా తనకో చరిత్ర ఉందని వైసీపీ ఆఫీసులో కూర్చుని పోసుకోలు కబుర్లు చెప్పిన అనిల్ కుమార్ మాటల నిర్వేదం వెనుక అసలు రహస్యం.. స్థానిక ఎన్నికల విషయంలో ఆయనకు నెల్లూరు సిటీలో అసలు బాధ్యతలే ఇవ్వకపోవడం. మున్సిపల్ ఎన్నికల్లో ఏకగ్రీవాలు జరిగితే తాను పోటీ చేయనంటూ ఆయన చేసిన ప్రకటనలు.. సొంతంగా బాధ్యత తీసుకోవడానికి చేసిన ప్రయత్నం అని వైసీపీ వర్గాలంటున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమన్వయ బాధ్యతలను పార్టీ అధిష్టానం ఆయనకు అప్పగించలేదు. ఆయన ఇంచార్జ్ కూడా కాదు. తాను ఏదో బాధ్యత తీసుకుంటున్నట్లు ఫోజు కొడుతూ చేసిన ప్రకటనలు కేవలం రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నమే. గత సార్వత్రిక ఎన్నికల నుంచి అనిల్ కుమార్ యాదవ్ రాజకీయ పరిస్థితి తలకిందులైంది. నెల్లూరు సిటీ నుంచి ఆయనను తప్పించి నరసరావుపేట ఎంపీగా బరిలోకి దించగా, అక్కడ ఘోర పరాజయం పాలైన తర్వాత ఆయన అటువైపు వెళ్లడం పూర్తిగా మానేశారు. తిరిగి తన సొంత ఇలాకా అయిన నెల్లూరులో పట్టు నిలుపుకుందామంటే, అక్కడ స్థానిక వైసీపీలో రెడ్డి నేతలు ఆయనను కనీసం కాలుమోపనివ్వకుండా అడ్డుకుంటోంది. దీంతో చేతిలో అసెంబ్లీ నియోజకవర్గం లేక, ఎంపీగా ఓడిపోయిన ప్రాంతానికి వెళ్లలేక అనిల్ తీవ్ర రాజకీయ శూన్యతను ఎదుర్కొంటున్నారు. మరోవైపు, నెల్లూరు సిటీ నియోజకవర్గంపై పట్టు బిగించేందుకు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇప్పటికే దూకుడు పెంచారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు సిటీ టికెట్‌ను లక్ష్యంగా చేసుకున్న పర్వతరెడ్డి, తాజాగా స్థానిక సమరానికి సంబంధించి నెల్లూరు సిటీ బాధ్యతలన్నింటినీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకే అ ప్ప గిం చా ర ంటూ బహిరంగంగా ట్వీట్ చేయడం అనిల్ వర్గానికి పెద్ద షాక్‌గా మారింది. కార్పొరేషన్ వ్యవహారాల్లో చక్రం తిప్పుదామనుకున్న అనిల్ ఆశలపై ఈ పరిణామం నీళ్లు చల్లినట్లయింది. పార్టీ పెద్దల నుంచి వచ్చిన ఈ స్పష్టమైన సంకేతంతో నెల్లూరు సిటీలో అనిల్‌కు రాజకీయంగా ద్వారాలు మూసుకుపోయినట్లేనని స్పష్టమవుతోంది. ఎలాగైనా తిరిగి నెల్లూరు సిటీ రాజకీయాల్లోకి రావాలని చూస్తున్న అనిల్ ప్రయత్నాలన్నీ వరుసగా బెడిసికొడుతున్నాయి. ఒకప్పుడు నెల్లూరు జిల్లా రాజకీయాల్లో మంత్రిగా చక్రం తిప్పి, ప్రత్యర్థులపై విరుచుకుపడిన ఆయన, నేడు సొంత పార్టీలోనే ఏ బాధ్యతా లేని స్థితికి దిగజారడం గమనార్హం. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సరైన నియోజకవర్గం లేక, నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల బాధ్యతలను సైతం ప్రత్యర్థి వర్గం దక్కించుకోవడంతో అనిల్ రాజకీయ భవిష్యత్తు పూర్తిగా అగమ్యగోచరంగా మారింది.

## గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్లు

-మొదటిపేజీ తరువాయి

వచ్చేదన్నారు. ఇప్పుడు మీ ఆరోగ్యం మీ ఫోన్‌లో ఉందని, ఎక్కడికి వెళ్లినా మీ ఆరోగ్యం ఫోన్‌లో చెక్ చేసుకోవచ్చని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్?ను క్రోడీకరించి ఆరోగ్యాన్ని రక్షిస్తామన్నారు. ప్రతి ఒక్క గిరిజన బిడ్డకు మెరుగైన ఆరోగ్యం ఇవ్వాలని సంకల్పించామన్నారు. గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రభుత్వా నిదన్నారు. ఏజెన్సీ ఏరియాలో మరికొన్ని సెల్ టవర్లు పెట్టించి కనెక్టివిటీ పెంచుతామ న్నారు. 3 నెలల్లో అల్లూరి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. "ఏ వైద్య పరీక్ష అయినా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిపేలా ఏర్పాట్లు చేస్తాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తున్నాం. దీంతో నేను సంతృప్తి చెందడం లేదు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలన్నీ గిరిజనులకే దక్కాలనేది ఈ ప్రభుత్వ విధానం. అందరికీ ఆమోదయోగ్యమైన జీవోను మళ్లీ తీసుకువస్తామని హామీ ఇస్తున్నా. వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు రోడ్లు వేసేలా చర్యలు తీసుకుంటాం. అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చాం. ఏజెన్సీ ప్రజలకు ఆదాయం అరకు కాఫీ, మిరియాల నుంచి వస్తోంది" అని సీఎం తెలిపారు.

**పారదర్శకంగా 16 వేలమందికి పోస్టులిచ్చాం**

ఒక్క రూపాయి కూడా అవినీతి జరగకుండా డీఎస్సీ నిర్వహించామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారదర్శకంగా 16 వేలమందికి టీచర్ పోస్టులిస్తే ఏడాది తర్వాత గొడ్డలి పార్టీ రాద్ధాంతం చేస్తోందని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ హయాంలో ఏపీపీఎస్సీలో అక్రమాలకు పాల్పడి, నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు గన్నెల పంచాయతీ ఆర్.కె.నగర్‌లో ప్రజలతో సీఎం చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలు, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. గర్భిణీతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ గ్రామంలో 47 ఇళ్లు, 189 మంది జనాభా ఉండగా, ఇక్కడ పాపులేషన్ మేనేజ్‌మెంట్ బాగుందని, అందుకు గల విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఓ మహిళ తన కుమార్తె నీట్ శిక్షణలో ఉందని తెలుపగా శెభాష్ అన్న ముఖ్యమంత్రి. అందరూ ఇదే స్ఫూర్తితో పిల్లలని చదివించాలన్నారు. మహిళలతో మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ఏం చేస్తున్నారు? ఏం చేయబోతున్నారు? అని ప్రశ్నించారు. ఆర్.కె.(రామకృష్ణ) నగర్ లో మొత్తం 16 మందితో సీఎం మాట్లాడారు. వారందరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు మీ వరకు చేరుతున్నాయా అని ఆరా తీశారు. చంద్రబాబు రాకను పురస్కరించుకొని ఆర్.కె.నగర్ మహిళలు, చిన్నారులు థింసా నృత్యంతో స్వాగతం పలికారు.

## ఎంబీబీఎస్, బీడీఎస్ ఫీజులు 10 శాతం పెంపు

-మొదటిపేజీ తరువాయి

కోటా ఏ-కేటగిరికి రూ. 18,150, బీ-కేటగిరికి (మేనేజ్‌మెంట్ కోటా) రూ.14.52లక్షలు, సీ-కేటగిరి(ఎన్నారై కోటా) రూ.43.56 లక్షల ఫీజులను నిర్ణయించారు. బీడీఎస్ కన్వీనర్ కోటా ఏ-కేటగిరికి రూ.15,730, బీ-కేటగిరికి రూ.4.84లక్షలు, సీ-కేటగిరికి రూ. 14.52 లక్షలుగా నిర్ణయించారు.

**మెడికల్ పీజీ కోర్సులకు**

మెడికల్ పీజీ కోర్సులకు క్లినికల్ డిగ్రీ ఏ-కేటగిరికి రూ.5,71,320, బీ-కేటగిరికి రూ.11,42,640, సీ-కేటగిరికి రూ.66,12,500 పారాక్లినికల్ డిగ్రీ, డిప్లమా ఏ-కేటగిరికి రూ.1,78,538, బీ-కేటగిరికి రూ.3,57,075, సీ-కేటగిరికి రూ.19,83,750 ప్రీ క్లినికల్ డిగ్రీ ఏ-కేటగిరికి రూ.80,937, బీ-కేటగిరికి రూ. 1,61,874, సీ-కేటగిరికి రూ.10,58,000గా నిర్ణయించారు. డెంటల్ క్లినికల్ పీజీ డిగ్రీ ఏ-కేటగిరికి రూ. 3,92,783, బీ-కేటగిరికి రూ.7,85,565, సీ-కేటగిరికి రూ.15,87,000 కాగా, పారా క్లినికల్ డెంటల్ పీజీ ఏ-కేటగిరికి రూ.3,53,504, బీ-కేటగిరికి రూ.5,74,759, సీ-కేటగిరికి రూ.9,25,750 నిర్ణయించారు. సూపర్ స్పెషాలిటీ కోర్సులకు జీఎస్ఎల్, కస్తూరి, నారాయణ, ఎన్నారై, డాక్టర్ సిద్దార్థ మెడికల్ కళాశాలల్లో రూ. 19,83,750 ఫీజు ఉంటుందని ఉత్తర్వులలో తెలిపారు. ఈమేరకు మూడు వేర్వేరు జీవోలను రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కార్యదర్శి వీరపాండ్యన్ విడుదల చేశారు.

**కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి నోటిఫికేషన్**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ కోర్సులో కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. మొదటి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా వెబ్ ఆప్షన్ల నమోదుకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇవాళ ప్రకటించిన తుది మెరిట్ జాబితాలో పేరున్న అభ్యర్థులందరూ వెబ్?ఆప్షన్లు ఇవ్వడానికి అర్హులని వెల్లడించింది.

## ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొనేలా

-మొదటిపేజీ తరువాయి

స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ.92 లక్షల ప్రైజ్ మనీ అందజేశారు. అలాగే జాతీయ, అంతర్జాతీయ వేదికల్లో పతకాలు సాధించిన 264 మంది క్రీడాకారులకు రూ.8.80 కోట్ల ప్రోత్సాహకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఓర్పు, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. ఆటలతో భవిష్యత్తు ఉండదనే అపోహను వీడాలని, క్రీడలను చదువుతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో మరింత ప్రాధాన్యం కల్పించేలా క్రీడా కోటా పెంపుపై అసెంబ్లీలో తీర్మానం తీసుకొస్తామని ప్రకటించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అమరావతిలో 500 ఎకరాల్లో అత్యాధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతోందని, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలోనూ భారీ క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచ స్థాయి పోటీల్లోనూ ఆంధ్రప్రదేశ్ నుంచి క్రీడాకారులు పాల్గొనేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి తీర్చిదిద్దేందుకు శాప్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. పాఠశాలల్లో క్రీడా మైదానాలు, వాకింగ్ ట్రాక్‌లు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆసియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు**

మరోవైపు అమరావతి ఛాంపియన్‌షిప్‌కు ఆసియా బుక్ ఆఫ్ రికార్డు దక్కింది. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి హరీష్ చేతుల మీదుగా క్రీడలశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ఛాంపియన్‌షిప్‌లో 26 జిల్లాల నుంచి అండర్-17, అండర్-23 విభాగాలకు చెందిన 9 వేలకుపైగా బాలబాలికల క్రీడాకారులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

## తగ్గేదెలా... అంటున్న కడప రెడ్డమ్మ

**కడప :** కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. కడపలో తనకు వైసీపీ పోటీయే కాదని ఆమె చేసిన వ్యాఖ్యలు అతివిశ్వాసమా? మరేదైనా కారణమా? అన్న చర్చ జరుగుతుంది. ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కడప నియోజకవర్గంలో తనకు వైసీపీ పోటీయే కాదని, తనను ఓడించే సత్తా ఆ పార్టీకి లేదని చెప్పడాన్ని పలువురు అతి విశ్వాసంగానే చూస్తున్నారు. ఎందుకంటే మహామహులే ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. జాతకాలు తిరగబడ్డాయి. అందులో తొలిసారి ఎన్నికయిన మాధవిరెడ్డి ఎంత? అని సోషల్ మీడియాలో కామెంట్స్ వినపడుతున్నాయి. వైసీపీ తనకు పోటీ యే కాదని చెప్పడం గర్వం తలకెక్కిందనడానికి కారణమని, అంతగా రెచ్చిపోతే ప్రజలే బుద్ధి చెబుతారని వైసీపీ సోషల్ మీడియాలో హెచ్చరిస్తున్నారు. అయితే కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి దూకుడుగా మరియు ఆత్మవిశ్వాసంతోఉండటానికి ప్రధానంగా రాజకీయ నేపథ్యం, చారిత్రక విజయం మరియు కుటుంబ నేపథ్యం కారణాలుగా ఉన్నాయి. రెండు దశాబ్దాల తర్వాత కడప అసెంబ్లీ సెగ్మెంట్‌లో తెలుగుదేశం పార్టీ తరపున గెలిచిన మొదటి మహిళా ఎమ్మెల్యే ఆమె. ఆమె మామ రెడ్డెప్పగారి రాజగోపాల్ రెడ్డి ఐదు సార్లు మంత్రిగా పనిచేసిన ప్రభావశీలమైన రాజకీయ కుటుంబం నుండి రావడంతో పాటు కుటుంబ వ్యాపారాల ద్వారా కన్‌స్ట్రక్షన్ రంగంలో అనుభవం కలిగి ఉండటం, నాయకత్వ లక్షణాలు ఉండటం. కూటమి ప్రభుత్వంలో కడప అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం, పవర్‌ఫుల్ స్పీచ్‌లు ఇస్తూ దూకుడు ప్రదర్శించడం వంటివి తనకు అనుకూలమని మాధవి రెడ్డి భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మాధవి రెడ్డి అనేక వివాదాల్లో చిక్కుకున్నారు. ఇస్తూ దూకుడు ప్రదర్శించడం వంటివి తనకు అనుకూలమని మాధవి రెడ్డి భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మాధవి రెడ్డి అనేక వివాదాల్లో చిక్కుకున్నారు.

# భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం.

**-ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి శిబిరాలు.**
**-పురాణ ఇతిహాసాలు సమాజానికి చైతన్య దీపికలు.**
**-డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేముల కదిలించే వార్త ఆగస్టు 29

భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని,ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి శిబిరాలని,పురాణ ఇతిహాసాలు సమాజానికి నిత్య చైతన్య దీపికలని రాజ్యసభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గం వేముల మండలం పెద్ద జూటూరు గ్రామంలో చంటి నాయన ఆశ్రమంలో ఆగస్టు 23 ఆదివారం నుంచి ఆగస్టు 29 శనివారం వరకు పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో భాగవత సప్తాహం కార్యక్రమం ఘనంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి చివరి రోజు అయిన శనివారం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడని తులసి రెడ్డి అన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శన, భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మికవేత్తలైన భాగవతులతో సమాలోచనలు ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం. మహాభారతం ఒక ధర్మ శాస్త్రం. మహాభాగవతం ఒక మోక్ష శాస్త్రం అని తులసి రెడ్డి వివరించారు. శ్రీమన్నారాయణు ని దశావతారాల వర్ణనా వైభవమే మహాభాగవతం .ధ్రువుడు, ప్రహ్లాదుడు, అంబరీషుడు,ముచికుందుడు,కుచేలుడు, గజేంద్రుడు తదితర భాగవతోత్తముల గాధల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించే మోక్ష శాస్త్రం భాగవతం.భాగవతాన్ని భక్తిశ్రద్ధలతో వారం రోజులపాటు పఠించినా,ఆలకించిన మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి.12 స్కందాలు, 335 అధ్యాయాలు,18 వేల శ్లోకాలతో వ్యాస మహర్షి సంస్కృతంలో మహాభాగవతాన్ని రచించగా,దీనిని తెలుగులో మృదుమధురమైన భాషలో భక్తకవి,సహజకవి పోతనామాత్యుడు ఆంధ్రీకరించి ఇచ్చాడు అన్నారు.కలియుగ ఆరంభంలో గంగా నది తీరాన శుక మహర్షి అధ్యక్షతన పరీక్షిత్తు మహారాజు మొట్టమొదటి భాగవత సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహించాడని,దీని ఫలితంగా పరీక్షిత్తు మహారాజుకు మోక్ష ప్రాప్తి కలిగిందని ప్రతీతి.అటువంటి పవిత్రమైన కార్యక్రమాన్ని పులివెందుల భాగవత సమాజం ఆధ్వర్యంలో పెద్దజూటూరు గ్రామానికి చెందిన భాగవతులు,భక్తులు భాగవత సప్తాహం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని తులసి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, సమాజ అధ్యక్షుడు చిన్న శివారెడ్డి,ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి,సలహాదారు నారాయణరెడ్డి, కార్యదర్శి రంగనాథం,అర్చకులు రామసుబ్బారెడ్డి, నిర్వాహకులు రవీంద్రారెడ్డి, భాగవతులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న ఐచర్ రమణ,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఉప కేంద్రాన్ని క్షేత్ర సందర్శనలో భౌతిక శాస్త్ర విద్యార్థినిలు

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 29 పులివెందుల లోనిప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల భౌతికశాస్త్రము మైనర్ సబ్జెక్టుగా చదువుతున్న ద్వితీయ మరియు తృతీయ సంవత్సర విద్యార్థినులు ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు అనుమతితో విజ్ఞాన శాస్త్ర సముపార్జన కోసం ప్రత్యక్ష క్షేత్ర సందర్శన లో భాగంగా భౌతిక శాస్త్ర అధ్యాపకులు శ్రీ. ఎన్.బి. శివరామిరెడ్డి, డాక్టర్ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రచ్చుమరి పల్లె దగ్గర గల ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ విద్యుత్ ఉప కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ నాగ మల్లేష్ విద్యుత్ జనరేషన్ కేంద్రాల నుండి విద్యుత్ ఉప కేంద్రాల వరకు ట్రాన్స్ఫార్మర్ల ద్వారా విద్యుత్ పంపిణీ విధానాన్ని అలానే విద్యుత్ ఉపకేంద్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థ గురించి కూలంకషంగా విద్యార్థినులకు వివరించి చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ క్షేత్ర సందర్శన ద్వారా ట్రాన్స్ఫార్మర్ల పనితీరు గురించి బాగా తెలుసుకున్నామన్నారు. ఎటువంటి ప్రత్యక్ష క్షేత్ర సందర్శన తమకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు.



# వైద్య సేవల్లో వైఎస్సార్ కడప జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

**-ఎర్రబల్లి కొత్తపల్లె విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆకస్మికంగా తనిఖీ**
**-డీఎంహెచ్ఓ డాక్టర్ పి. యుగంధర్**



పులివెందుల రురల్ కదిలించే వార్త ఆగస్టు 29

ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందేలా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల పనితీరును మరింత బలోపేతం చేయాలని వైఎస్సార్ కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.యుగంధర్ అధికారులను ఆదేశించారు.శనివారం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎర్రబల్లి కొత్తపల్లె విలేజ్ హెల్త్ క్లినిక్‌ను డీఎంహెచ్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్లినిక్‌లో అందుతున్న వైద్య సేవలు, వ్యాక్సినేషన్ ప్రక్రియ, రికార్డుల నిర్వహణ, మందుల నిల్వలను పరిశీలించారు.టీకాలు వేయించుకుంటున్న గర్భిణులతో డీఎంహెచ్ఓ స్వయంగా మాట్లాడి, వారికి అందిస్తున్న టీకాల వివరాలు, వాటి ప్రాధాన్యత, ఏ టీకా ఎందుకు వేస్తున్నారనే అంశాలపై అవగాహనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులు, సిబ్బందితో మాతా--శిశు సంరక్షణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్ మీడియా తో మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల్లో నాణ్యతతో పాటు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు.గర్భిణుల నమోదు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, ప్రసవ పూర్వ--అనంతర సంరక్షణ, చిన్నారులకు సకాలంలో వ్యాక్సినేషన్ అందించే ప్రక్రియలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నూరు శాతం సాధించేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఎర్రబల్లి కొత్తపల్లె విలేజ్ హెల్త్ క్లినిక్‌ను జిల్లాలోనే ఉత్తమ క్లినిక్‌గా తీర్చిదిద్దేందుకు వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌యం లు , ఎంపీహెచ్‌ఏలు, ఆశా కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్ సూచించారు.వైద్య సేవల్లో వైఎస్సార్ జిల్లాను అగ్రస్థానంలో నిలపడానికి ప్రతి ఒక్కరూ సమష్టి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాజా మొహిద్దీన్, డీపీఎంవో డాక్టర్ మహమ్మద్ తహా, డీపీవో నారాయణ, డాక్టర్ బాలాజీ, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ నరేష్, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణవేణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుభాష సంస్కృతి,సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతిబింబం

**- ఘనంగా జాతీయ తెలుగు భాషా దినోత్సవం**

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 29

పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో జాతీయ తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగినదని కళాశాల ప్రిన్సిపల్ డా.బి. శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలుగుభాష గొప్ప సాహిత్య సంపదను,సాంస్కృతిక వైభవాన్ని కలిగి ఉన్నదని మాతృభాష పట్ల ప్రతి ఒక్కరు గౌరవం అభిమానం కలిగి ఉండాలని అన్నారు.వైస్ ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనీత మాట్లాడుతూ తెలుగుభాష మన సంస్కృతి,సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతిబింబం అని అన్నారు.తెలుగు విభాగాధిపతి డా.కె.విజయలక్ష్మి మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామమూర్తి పంతులుగారు చేసిన విశేష కృషి తెలుగు భాష చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని పేర్కొన్నారు.తదుపరి విద్యార్థినులు సాహిత్య ప్రక్రియలైన పద్యాలు,కథలు, పాటలు,సామెతలు, జాతీయాలను ఆలపించారు .ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్ మూర్తి,శ్రీనివాసులు, ప్రభావతి,శే వామావతి, వాణి,మస్తాను బి,ప్రవల్లిక,లిఖిత,శ్రీవాణి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..

**- సీబీఆర్ రైట్ కెనాల్‌కు చిత్రావతి నుంచి నీటి విడుదల**
**-- తుంగభద్ర ప్రాజెక్ట్‌లి హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి**




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 29

రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని చిత్రావతి నుంచి సీబీఆర్ రైట్ కెనాల్‌కు కూటమి ప్రభుత్వం నీటిని విడుదల చేసిందని,పది రోజుల పాటు నీటిని విడుదల చేయనున్నట్లు తుంగభద్ర ప్రాజెక్ట్‌లి లిహైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూకూటమి ప్రభుత్వం రైతుల సాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్విని యోగం చేస్తోంది.రైతుల సాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.రైతుల సంక్షేమం, సాగునీటి భద్రత, పంటలకు నీటి భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం అని జోగిరెడ్డి తెలియజేశారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో అభిషేకాలు అన్నదానలు

**-కోతి సమాధి వద్ద శ్రావణ శనివారపు శోభ**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 29

పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు స్వామివారికి అభిషేకాలు అనంతరం అన్నదాన కార్యక్రమాలతో శ్రావణ శనివారపు శోభ సంతరించుకున్నది. పవిత్రమైన శ్రావణ మాసాన్ని అందునా శనివారాన్ని పురస్కరించుకుని పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల అభిషేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు అనంతరం అధిక సంఖ్యలో పాల్గొన్నటువంటి భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సమస్త భక్తజనానికి శుభకరమైన శ్రావణమాసం నందు నిర్వహించే పూజాధికాలతో పాటు అన్నదాన కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు



సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 29

సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మాసం శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ శ్రావణమాసంలో ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దులకొండపై వైభవంగా శ్రీ స్వామివారి కల్యాణోత్సవం

**- శ్రావణమాస మూడో శనివారం ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాద వితరణ**





వేంపల్లె ఆగస్టు 29 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని పాపాగ్ని నది తీరాన ఎద్దులకొండపై కొలువుదీరిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి (శ్రీ వెంకటేశ్వర స్వామి) వారి ఆలయంలో శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా స్వామివారి, అమ్మవారి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ముఖ్య అర్చకులు శ్రీ హరి ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కల్యాణోత్సవానికి అసం ఖ్యాకం గా భక్తులు హాజరై స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం ఇన్‌చార్జి శ్రీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి), హెచ్ఎల్‌బీసీ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి, వేంపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఆర్. శ్రీను స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరికీ దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానంలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమానికి పులివెందుల పట్టణానికి చెందిన ఎద్దుల కొండయ్య, ఆయన ధర్మపత్ని రమాదేవి కుటుంబ సభ్యులు రూ.50 వేల విరాళాన్ని సమర్పించారు.కల్యాణోత్సవ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీవీ రమణ, సభ్యులు నాగశెట్టి సునీల్, అద్దంకి రామయ్య, శ్రీమతి తప్పెట వరాలు, వేంపల్లె పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే. సుభాష్, చైర్మన్ పీవీ రమణ పర్యవేక్షించారు. శ్రావణమాస మూడో శనివారం సందర్భంగా ఆలయంలో భక్తులతో ఆధ్యాత్మిక

# గండి క్షేత్రం అంజన్న భక్తులకు భారీ అన్నదానం

## - శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు



వేంపల్లె ఆగస్టు 29 (కదిలించే వార్త):

రాయలసీమలో ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తుల కోసం శ్రావణమాసం మూడో శనివారం వేంపల్లె కడప రోడ్డు హనుమాన్ జంక్షన్ వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గండి క్షేత్రం మాజీ పాలకమండలి సభ్యుడు పసుపులేటి బాబు ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గండిక్షేత్రానికి కాలినడకన, ఇతర మార్గాల్లో వెళ్తున్న భక్తులకు నిర్వాహకులు భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా పసుపులేటి బాబు మాట్లాడుతూ, శ్రావణమాసంలో స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివెళ్తున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం గత కొన్నేళ్లుగా ప్రతి మూడో శనివారం అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు సేవ చేయడం ద్వారా ఆత్మసంతృప్తి లభిస్తోందన్నారు. కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటీఎం ప్రసాద్, కిషోర్, పసుపులేటి గంగులయ్య, రామగంగాధర్ (చిన్నా), సుబ్బారెడ్డి, రామాంజనేయరెడ్డి, మల్లికార్జున, చరణ్, కోనేటి నారాయణ, టి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లతో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారికి నేత్రపర్వ అలంకరణ

## - ధనలక్ష్మీ రూపంలో కొలువుదీరిన స్వామివారు.. భక్తులను ఆకట్టుకున్న విశేష అలంకరణ



వేంపల్లె ఆగస్టు 29 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని నాలుగు అడుగుల రోడ్డులో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి ధనలక్ష్మీ రూప అలంకరణను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ వెంకటరమణ, ఈఓ సుభాష్ ఆదేశాలు, పర్యవేక్షణలో ఆలయ అర్చకులు తిరుమల వేణు ఆధ్వర్యంలో స్వామివారికి ఈ విశేష దివ్య అలంకరణను చేపట్టారు.భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ ముఖ విలువల గల కరెన్సీ నోట్లను ఉపయోగించి స్వామివారికి అత్యంత కళాత్మకంగా అలంకరణ చేశారు. ?10, ?20, ?50, ?100, ?500 నోట్లతో పట్టు పంచె కట్టు రూపం, సుందర హారాలు, మకర తోరణం, నేపథ్య అలంకరణలను తీర్చిదిద్దారు.స్వామివారి దివ్య మంగళ స్వరూపంపై కరెన్సీ నోట్లతో రూపొందించిన మాలలు, వివిధ రకాల అలంకారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ధనలక్ష్మీ రూపంలో దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. విశేష అలంకరణను చూసిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

# గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషోద్ధారకుడు

## -జగన్, చంద్రబాబు తెలుగు భాష విధ్వంసకులు.. మాతృభాష పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లె, ఆగస్టు 29 (కదిలించే వార్త):

వ్యావహారిక తెలుగు భాషోద్యమ పితామహుడు స్వర్గీయ గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషోద్ధారకుడని, అయితే ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు భాష విధ్వంసకులుగా మారడం దురదృష్టకరమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.గిడుగు రామమూర్తి పంతులు 163వ జయంతిని పురస్కరించుకుని శనివారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ, గిడుగు రామమూర్తి పంతులు తన జీవితమంతా తెలుగు భాష ఉద్ధరణ కోసం, ముఖ్యంగా వ్యవహారిక తెలుగు భాష అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన జన్మదినమైన ఆగస్టు 29ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించిందన్నారు.తెలుగు భాషకు సుమారు 2,500 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉందని, ప్రపంచంలోని ప్రాచీన భాషల్లో తెలుగు ఒకటని తెలిపారు. తొలి తెలుగు శాసనం కడప జిల్లా ఎర్రగుంట్ల సమీపంలోని కలమల్ల గ్రామంలో లభించడం కడప జిల్లాకే గర్వకారణమన్నారు. ప్రపంచంలో ఎక్కువ మంది మాట్లాడే భాషల్లో తెలుగు ఏడవ స్థానంలో, భారతదేశంలో నాలుగో స్థానంలో ఉందని పేర్కొన్నారు.విదేశీయుడైన నికోలస్ కాంటీ తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా కొనియాడారని, శ్రీకృష్ణదేవరాయలు 'దేశభాషలందు తెలుగు లెస్స' అని ప్రస్తుతించారని గుర్తుచేశారు. తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి సైతం తెలుగును 'సుందర తెలుగు'గా ప్రశంసించారని తెలిపారు.గ్రాంథిక భాషగా ఉన్న తెలుగును వ్యవహారిక భాషగా మార్చి సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా చేసిన ఘనత గిడుగు రామమూర్తి పంతులుదేనని తులసి రెడ్డి అన్నారు.పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం 2019 నవంబర్ 20న జారీ చేసిన జీవో నంబర్ 85 చారిత్రక తప్పిదమని విమర్శించారు. ఆ జీవోను రద్దు చేయకుండా కొనసాగించడం చంద్రబాబు ప్రభుత్వానికి మరో చారిత్రక తప్పిదమన్నారు.మాతృభాషకు ప్రాధాన్యత తగ్గితే తెలుగు భాష భవిష్యత్తులో మృతభాషగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "శ్వాస ఆగితే మనిషి చస్తాడు.. భాష ఆగితే జాతి చస్తుంది" అని అన్నారు. తెలుగు భాష, తెలుగు జాతి వారసత్వ సంపద అని, దానిని పరిరక్షించి మరింత అభివృద్ధి చేసి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రస్తుత తరంపై ఉందన్నారు.తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గత వైకాపా ప్రభుత్వం జారీ చేసిన జీవో 85ను చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, రాష్ట్రంలో ప్రాథమిక విద్యను మాతృభాష అయిన తెలుగు మాధ్యమంలోనే కొనసాగించాలని తులసి రెడ్డి కోరారు. తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగాల్లో రెండు శాతం అదనపు మార్కులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పరభాష నేర్చినా... మాతృభాషను మరువద్దు!

## - శ్రీ వీరబ్రహ్మేంద్ర కళాశాలలో ఘనంగా మాతృభాషా, జాతీయ క్రీడా దినోత్సవాలు




బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 29

మండలంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో మాతృభాషా దినోత్సవం (తెలుగు భాషా దినోత్సవం), జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.కె. వల్లి సూచనల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, తెలుగు అధ్యాపకులు ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కన్నతల్లిని ఎంతగా ప్రేమిస్తామో, కనువిప్పు కలిగించే మాతృభాషను కూడా అంతే గౌరవించాలని పిలుపునిచ్చారు.

### భాషా విప్లవకారుడు 'గిడుగు' సేవలు అజరామరం

గ్రాంథిక భాషలోనే నలిగిపోతున్న తెలుగును సామాన్యుడి ముంగిటకు తెచ్చిన యుగపురుషుడు



గిడుగు వెంకట రామమూర్తి పంతులు అని ప్రిన్సిపాల్ కొనియాడారు. వ్యావహారిక భాషా ఉద్యమ పితామహుడైన గిడుగు జయంతిని (ఆగస్టు 29) పురస్కరించుకుని మనం తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, నాడు ఆయన చేసిన కృషి వల్లే నేడు మనమందరం సులభమైన శైలిలో చదవగలుగుతున్నామని గుర్తుచేశారు.అనంతరం ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ముడియం గురుస్వప్న, అధ్యాపకురాలు మమత మాట్లాడుతూ.. పరభాషా వ్యామోహంలో పడి సొంత భాషను నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులకు హితవు పలికారు. ఇతర భాషలు నేర్చుకోవడం తప్పేమీ కాదని, కానీ మాతృభాష పట్ల ఉన్న మమకారాన్ని కాపాడుకుంటూ దాని వికాసానికి కృషి చేయాలని స్పష్టం చేశారు.

### ధ్యాన్‌చంద్ సేవలకు నివాళి

అలాగే భారత్‌కు ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు అందించి 'హాకీ మాంత్రికుడు'గా పేరుగాంచిన ప్రసిద్ధ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమం ప్రారంభంలో గిడుగు వెంకట రామమూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో అధ్యాపకులు బాలసుబ్బయ్య, రమణ, శోభారాణిలతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం

## -పదేళ్లుగా కొనసాగుతున్న సేవా కార్యక్రమం: మానవత జిల్లా సంయుక్త కార్యదర్శి డాక్టర్ యోగీశ్వర బాబు



వేంపల్లె ఆగస్టు 29 (కదిలించే వార్త):

రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలో జరుగుతున్న శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా మూడో శ్రావణ శనివారం సందర్భంగా వేలాది మంది భక్తులు కాలినడకన గండిక్షేత్రానికి చేరుకుని ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి కాలినడకన గండిక్షేత్రానికి వెళ్తున్న భక్తులకు సేవలందించేందుకు వేంపల్లె గండి రోడ్డులోని బృందావనం కాలనీ వద్ద మానవత జిల్లా సంయుక్త కార్యదర్శి డాక్టర్ యోగీశ్వర బాబు ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ, శ్రావణమాసంలో గండిక్షేత్రానికి కాలినడకన వెళ్లే ఆంజనేయ స్వామి భక్తులకు సేవ చేయాలనే ఉద్దేశంతో గత పది సంవత్సరాలుగా ప్రతి ఏడాది అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా



ఎంతో సంతృప్తి కలుగుతుందని అన్నారు. గండిక్షేత్రానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు.శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా భక్తులకు సేవ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. భక్తుల ఆకలి తీర్చడంతో పాటు, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అన్నదాన కార్యక్రమం వద్ద సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డాక్టర్ యోగీశ్వర బాబు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు భక్తులు అభినందించారు. శ్రావణమాసంలో భక్తులకు అన్నదానం చేయడం ద్వారా ఆంజనేయ స్వామి భక్తుల పట్ల మానవతా సేవా భావాన్ని చాటుతున్నారని పలువురు భక్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేంపల్లె మానవత సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి, సంస్థ సభ్యులు డాక్టర్ రంగయ్య, రాజారాం, రంగారెడ్డి, శివకుమార్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ధన, చలపతి, నాగభూషణం, కొప్పుల గంగయ్య, రామమునిరెడ్డి, ఎస్దాని తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతులు సంస్కృతికి వారధులు

## -సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల దినోత్సవ సభలను విజయవంతం చేయాలి

## -బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

వేంపల్లె, ఆగస్టు 29 (కదిలించే వార్త):

సంచార జాతులు దేశ సంస్కృతి, సంప్రదాయాలకు వారధులుగా నిలుస్తున్నాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈనెల 30, 31 తేదీల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్న సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల దినోత్సవ సభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.శనివారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ, సంచార జాతుల వారు దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో సంచరిస్తూ కళలకు మనుగడ కల్పించడంతో పాటు, ఆచార సంప్రదాయాలకు రూపం ఇచ్చారని తెలిపారు. సనాతన ధర్మానికి వారధులుగా ఉంటూ దేశ సాంస్కృతిక వైభవం పునరుద్ధరణకు తమ వంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో కూడా సంచార జాతుల వారు గ్రామాల్లో తిరుగుతూ తమ పాటలు, కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. వీరు దేశానికి అందించిన సాంస్కృతిక సేవలు ఎంతో గొప్పవని అన్నారు.సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల సమస్యలను గుర్తించి, వారిని ఒకే వేదికపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 30, 31 తేదీల్లో రాష్ట్రంలోని తిరుపతి, రాజమండ్రి, విజయవాడ, అనంతపురం, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మన జిల్లాలో బుడగజంగాలు, పూసల, దేవరగంట సాయిబు, దాసరి, దొమ్మరి, వడ్డెర, ఎరుకుల, యానాది, బుడబుక్కల, పిచ్చుకుంట తదితర అనేక సంచార, అర్ధ సంచార జాతులు ఉన్నాయని, వీరు ఎన్నో




ఏళ్లుగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. సంచార జాతులకు స్థిర నివాసం, విద్యా అవకాశాలు, ఉపాధి అవకాశాలు, కళలకు గుర్తింపు, వారసత్వానికి గౌరవం కల్పించాలన్న డిమాండ్లతో ఈ సభలు నిర్వహిస్తున్నట్లు గాలి హరిప్రసాద్ తెలిపారు. సంచార జాతులందరూ ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రవి యాదవ్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

## -తెలుగు భాషను భావితరాలకు అందించాలి.. క్రీడలతో శారీరక, మానసిక వికాసం




వేంపల్లె ఆగస్టు 29 (కదిలించే వార్త): వేంపల్లెలోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన గిడుగు రామమూర్తి పంతులు, హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, వ్యావహారిక తెలుగు భాష అభివృద్ధికి గిడుగు రామమూర్తి పంతులు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తల్లి లాంటి తెలుగు భాషను నిర్లక్ష్యం చేయకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్నామని, క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు కొనియాడిన తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థి ఫర్హాన్ ఆలపించిన తెలుగు భాష గొప్పతనాన్ని తెలిపే పాట ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## గండి క్షేత్రంలో బీటెక్ రవి ప్రత్యేక పూజలు
## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: బీటెక్ రవి



వేంపల్లె ఆగస్టు 29 (కదిలించే వార్త):

శ్రావణ శనివారం సందర్భంగా వేంపల్లెలోని శ్రీ వృషభాలేశ్వర స్వామి ఆలయం, గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామివారి ఆలయాలను పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి దర్శించుకున్నారు. తుంగభద్ర హైలెవల్ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# గండిక్షేత్రంలో భక్తులకు ఘనంగా అన్నదానం

**-మధ్యాహ్నం 4 వేల మందికి భోజనం.. రాత్రి 2 వేల మందికి అల్పాహారం**





వేంపల్లె ఆగస్టు 29 (కదిలించే వార్త): రాయలసీమ జిల్లాల్లో ప్రసిద్ధి గాంచిన గండిక్షేత్రంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు పచ్చిపులుసు మురళీకిషోర్ మాట్లాడుతూ, శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా మధ్యాహ్నం సుమారు 4,000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే రాత్రి సుమారు 2,000 మంది భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శ్రావణమాసంలో వచ్చే నాలుగో శనివారం కూడా భక్తుల కోసం మధ్యాహ్నం అన్నదానం, రాత్రి అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు మురళీకిషోర్ తెలిపారు. గండిక్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామివారి పాదాల చెంతకు వచ్చే భక్తులకు అన్నదానం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించినట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం కమిటీ సభ్యులు, వేంపల్లె ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద డిగ్రీ కళాశాలలో తెలుగు, క్రీడా దినోత్సవ వేడుకలు

**-విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, క్రీడా పోటీలు**





వేంపల్లె ఆగస్టు 29 (కదిలించే వార్త): వై.ఎస్.ఆర్. వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఎన్ఎస్ఎస్ , వ్యాయామ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషాభివృద్ధికి చేసిన సేవలను, మేజర్ ధ్యాన్‌చంద్ క్రీడా రంగంలో సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తెలుగు భాషపై, క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాజియా బేగం, అకడమిక్ కోఆర్డినేటర్ ఎస్. నాగేంద్ర సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎ. కుమార్ రాజా, జనార్దన్ భాష, క్రీడల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, మై భారత్ రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు పనిగట్టుకుని కిడ్నాప్ చేశారని చెప్పడం తగదు

**...... తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్త ఎల్లారెడ్డి**



కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 29

వైసీపీ నాయకులు పనిగట్టుకుని కిడ్నాప్ చేశారని చెప్పడం తగదని ఫ్లై ఓవర్ నిర్మాణంలో వచ్చిన సమస్యలు తెలుసుకునేందుకు పిలిచామని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్త ఎల్లారెడ్డి తెలిపారు శనివారం నగర పంచాయతీలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం ఆర్ అండ్ బి అధికారులు ఫ్లైఓవర్ నిర్మాణం లో భాగంగా అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం పనులు చేపడుతుంటే కొంతమంది స్థానికులు వారికి నష్టపరిహారం రాలేదని అడ్డుకున్నారని ఆ విషయం తెలుసుకున్న మా నాయకుడు సమస్య ఏందో తెలుసుకునేందుకు పిలిపిస్తే అందులో వైసిపి నాయకులు ఉన్నారని వారిని కిడ్నాప్ చేశామని ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం ఉన్నారు గత వైసిపి పరిపాలన ఐదు సంవత్సరాలలో ప్రస్తుత టిడిపి పరిపాలన రెండు సంవత్సరాలలో ఎలా అభివృద్ధి జరిగిందో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఈ చర్చకు మానాయకుడు పుత్తా నరసింహారెడ్డి ఎమ్మెల్యే కృష్ణచైతన్య రెడ్డి అవసరం లేదని చర్చ ఎక్కడ పెట్టిన మీరు అడిగిన ప్రశ్నలకు మేము సమాధానం చెప్తాం మీరు. మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము మీకుందా అని ఆయన ప్రశ్నించారుబాధితులను అధికారుల ముందే మాట్లాడి సమస్య తెలుసుకోవడానికి పిలిస్తే కిడ్నాప్ అంటూ వైసీపీ నాయకులు ప్రచారం చేయడం తగదనారు అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్చుకోలేక అంబటి సురేష్ అనే వైసిపి నాయకుడు తో డ్రామాలు చేయించరానారు ఒకవేళ కిడ్నాప్ చేసిన వ్యక్తిని బాధితులతో సహా కూర్చోబెట్టి ఎలా మాట్లాడతారనారుకమలాపురానికి చిరకాల కోరిక అయిన ఆర్ఓబి పనులు వేగంగా జరగడానికి ఓర్చుకోలేకే కుట్ర చేస్తున్నారన్నారు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన రవీంద్రనాథ్ రెడ్డి ని కమలాపురం ప్రజలు ఆదరిస్తే మీరు ఏమి అభివృద్ధి చేశారో తెలపాలన్నారు పంచాయతీ గా ఉన్న కమలాపురాన్ని నగర పంచాయతీగా చేసి పేద ప్రజలకు ఉపాధి హామీ లేకుండా ప్రజల జీవన ఉపాధి లేకుండా చేసింది మీరు కాదని ప్రశ్నించారు నిత్యం ప్రజల గురించి నియోజకవర్గం అభివృద్ధి గురించి ఆలోచించే నాయకుడు మా పుత్తా నరసింహారెడ్డి ఎమ్మెల్యే చైతన్య రెడ్డి అభివృద్ధి చూసి ఓడవలేక ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎప్పటికైనా కమలాపురం అభివృద్ధి జరగాలంటే అది టిడిపి పార్టీ సాధ్యమవుతుందని ఆయన తెలిపారు కార్యక్రమంలో దివాకర్ రెడ్డి కంకర సుబ్బారెడ్డి జంపాల నరసింహారెడ్డి ప్రసాద్ రెడ్డి ధర్మారెడ్డి ఎల్లారెడ్డి చిన్న సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల కోటలో 'కూటమి' పాగా వేసేనా? మున్సిపల్ పీఠంపై ఉత్కంఠ పోరు!

**-గతం పునరావృతం అవుతుందంటున్న వైకాపా, ట్రెండ్ సెట్ చేస్తామంటున్న తెదేపా**

**-'వై నాట్ కుప్పం'కు కౌంటర్‌గా 'వై నాట్ పులివెందుల' అంటున్న తెదేపా నేతలు**





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 29 వై నాట్ పులివెందుల లక్ష్యంగా కూటమి వ్యూహాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరమైన పోరుకు పులివెందుల మున్సిపాలిటీ వేదిక కానున్నదని వైసిపి వ్యతిరేకవర్గాలు చర్చించుకుంటున్నాయి. గతంలో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన 'వై నాట్ కుప్పం' అనే సవాల్‌కు కౌంటర్‌గా, ఇప్పుడు ( ఎన్డీయే కూటమి (టీడీపీ–జనసేన–బీజేపీ) వర్గాలు 'వై నాట్ పులివెందుల' నినాదాన్ని తెరపైకి తెచ్చి వైఎస్సార్ జిల్లా రాజకీయాల్లో సరికొత్త ట్రెండ్ సృష్టించేందుకు నేటి నుండే వ్యూహ రచనలు కొనసాగుతున్నాయని అధికార పక్ష నేతలు పేర్కొంటున్నారు. పులివెందుల దాదాపు 40 సంవత్సరాలకు పైగా వైఎస్ కుటుంబానికి కంచుకోటగా పులివెందుల కొనసాగుతుండగా దివంగత వైఎస్ రాజారెడ్డి పంచాయతీ ప్రెసిడెంట్‌గా రెండుసార్లు బాధ్యతలు నిర్వర్తించగా ఆ తర్వాత వైఎస్ రాజశేఖరరెడ్డి అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యవేక్షణలోనే స్థానిక సంస్థల నుంచి మున్సిపల్ చైర్మన్ వరకు అన్ని పదవులూ వారి బలపరిచిన అభ్యర్థులకే దక్కాయి.?పంచాయతీ నుంచి 2005లో మున్సిపాలిటీగా మారిన తర్వాత 2009 నుండి జరిగిన మూడు ఎన్నికల్లోనూ వైఎస్ కుటుంబానిదే తిరుగులేని హవా నడిచింది. 2009లో పులివెందుల మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు మూడుసార్లు ఎన్నికలు జరిగాయి.?2009 బీసీ కేటగిరీకి రిజర్వ్ కావడంతో యాదవ సామాజిక వర్గానికి చెందిన డి.రుక్మిణి తొలి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.?2014 ఓసీ మహిళకు రిజర్వ్ కావడంతో వైఎస్ కుటుంబానికి చెందిన వైఎస్ ప్రమీల చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నారు.?2021 బీసీ కేటగిరీలో వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వల్లేపు వరప్రసాద్ మున్సిపల్ చైర్మన్ అయ్యారు.

### కూటమిలో జోష్ తెచ్చిన జడ్పీటీసీ ఉప ఎన్నిక ఫలితం:

ఇటీవల జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి (బీటెక్ రవి సతీమణి) విజయం సాధించడం కూటమి శ్రేణుల్లో అనూహ్యమైన ధీమాను నింపింది. నియోజకవర్గంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చోటుచేసుకున్న ఈ మార్పును ఆధారం చేసుకుని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని టీడీపీ–కూటమి వర్గాలు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రణాళికలు రచిస్తున్నాయి.?మరోవైపు,సొంత గడ్డపై తమ పట్టును కోల్పోకూడదని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. పులివెందులలో పట్టు నిలబెట్టుకోవడానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు పార్టీ సమన్వయకర్తలు వార్డుల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. స్థానిక సమస్యలు,అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ వైఎస్ కుటుంబంపై ఉన్న అభిమానమే తమను మళ్లీ గెలిపిస్తుందని ఆ పార్టీ నమ్ముతోంది.?పులివెందుల మున్సిపాలిటీకి నాలుగోసారి జరగనున్న ఈ ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ స్థానం ఏ కేటగిరీకి రిజర్వ్ అవుతుందనే అంశం అత్యంత కీలకంగా మారింది. ఎస్సీ,బీసీ లేదా జనరల్ కేటగిరీల్లో ఏది ఖరారవుతుందో చూసి,దానికి తగిన బలమైన స్థానిక అభ్యర్థులను రంగంలోకి దింపేందుకు ఇరు పక్షాలు సిద్ధమవుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే పులివెందుల రాజకీయం మరింత రసవత్తరంగా మారడం ఖాయంగా కనిపిస్తుందని అధికార పక్ష నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వైద్య విద్య ఫీజుల పెంపును ఉపసంహరించుకోవాలి

**- ఆర్ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్**



కడప, ఆగస్టు 29: కదిలించే వార్త వైద్య విద్య ఫీజులను భారీగా పెంచుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆర్ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్ డిమాండ్ చేశారు. కడపలోని ఆర్ఎస్‌యూ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంబీబీఎస్‌లో బీ–కేటగిరీ ఫీజు రూ. 14.52 లక్షలకు, సీ–కేటగిరీ ఫీజు రూ. 43.56 లక్షలకు పెంచడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. బీడీఎస్ ఫీజుల పెంపు కూడా ఆందోళనకరమని పేర్కొన్నారు. నీట్ లో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ భారీ ఫీజులు చెల్లించలేక పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితి రాకూడదన్నారు. ఫీజులు తగ్గించడంతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో విడుదల చేసి, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు జస్వంత్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చీకటి తుడిచేందుకు వెళ్తే... మృత్యువై తాకిన విద్యుత్!

**- బ్రహ్మంగారిమఠంలో చెట్టుపై నుంచి పడి 18 ఏళ్ల యువకుడికి తీవ్ర గాయాలు**

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 29

ఇంట్లో పోయిన వెలుగులను తిరిగి తెచ్చేందుకు ఆ యువకుడు వేసిన అడుగులు చివరికి అతని ప్రాణాల మీదికే తెచ్చింది. సర్వీస్ వైరు సరిచేద్దామని చెట్టు ఎక్కిన 18 ఏళ్ల కుర్రాడిని కరెంట్ షాక్ రూపంలో ప్రమాదం ముంచెత్తింది. ఈ దిగ్భ్రాంతికర సంఘటన బ్రహ్మంగారిమఠంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మండల కేంద్రంలోని పోలేరమ్మ గుడి సమీపంలో గల శ్రీ వనదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో నివాసముంటున్న వెంకట భరత్ (18) ఇంట్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఇంటి పక్కనే ఉన్న చెట్టు కొమ్మల మధ్య గుండా వెళ్తున్న సర్వీస్ వైరును సరిచేసేందుకు భరత్ చెట్టు ఎక్కాడు. వైరును తాకగానే ఒక్కసారిగా విద్యుత్ షాక్ కొట్టడంతో అదుపుతప్పి తీవ్ర ఎత్తు నుంచి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో భరత్ తల, కాళ్లు, చేతులు, పొట్ట భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. రక్తం మడుగులో పడివున్న భరత్‌ను చూసి స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### భద్రతా చర్యలు ఏవి?

జనవాసాల మధ్య చెట్లకు వేలాడుతున్న ప్రమాదకరమైన విద్యుత్ తీగలే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లైన్లను సరిచేసి, తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు



## ఎమ్మెల్యే మాధవిరెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**- టీడీపీ కోశాధికారి మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి**

కడప, ఆగస్టు 29: కదిలించే వార్తకడప ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీమతి రెడ్డప్పగారి మాధవిరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కడప నగరంలోని ద్వారకానగర్‌లో ఆమె నివాసంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కోశాధికారి మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాధవిరెడ్డిని శాలువాతో సత్కరించి, పూలబొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన అనతికాలంలోనే కడప అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కడప ప్రజల గుండెల్లో మాధవిరెడ్డి చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో, కడప నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో మాధవిరెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని చంద్రశేఖర్‌రెడ్డి ఆకాంక్షించారు.



# కమల్ అమృత్ వాణి-242



గురోః ప్రసాదలాభేన జ్ఞానమార్గః ప్రకాశతే ।
శ్రద్ధయా సేవయా నిత్యం శిష్యో విద్యామవాప్నుయాత్ ॥

తాత్పర్యం.

గురువు మన జీవితానికి జ్ఞానదీపం వెలిగించే మార్గదర్శి.గురువు పట్ల శ్రద్ధ, గౌరవం కలిగి ఉండటం శిష్యుని ప్రధాన లక్షణం.విద్య కేవలం పుస్తకాల ద్వారా మాత్రమే కాక, గురువుల అనుభవం ద్వారా కూడా లభిస్తుంది.వినయంతో గురువును ఆశ్రయించినవాడు జ్ఞానాన్ని సులభంగా గ్రహించగలడు.గురువు చెప్పే మంచి మాటలు జీవితానికి దిశానిర్దేశం చేస్తాయి.శ్రద్ధతో నేర్చుకున్న విద్య మనిషి వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది.గురువును గౌరవించడం అంటే జ్ఞానాన్ని గౌరవించడమే.

గురుకృప, శ్రద్ధ, వినయం కలిసినప్పుడే విద్య జీవనవెలుగుగా మారుతుంది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు




కడప, ఆగస్టు 29: కదిలించే వార్త

కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి కి సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనం సిలాస్ శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బోనం సిలాస్ ఎమ్మెల్యేతో కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అన్నమయ్య సర్కిల్ నందు ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా రిమ్స్ బోర్డు డెవలప్మెంట్ కమిటీ మెంబర్లు డీఎస్. వలి, సివి.సుబ్బయ్య, అనొష్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అందూరి రాజ గోపాల్ రెడ్డి, ఉంగరాల విజయ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,పట్టుదల, ఆత్మవిశ్వాసం,జట్టుస్ఫూర్తిని పెంపొందిస్తాయి.

### -పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు
### -షకీరా బేగం ఖాద్రి




కడప ఆగస్టు:29 కదిలించే వార్త మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ హై స్కూల్ బుచ్చర్ స్ట్రీట్ పాఠశాలలో ఘనంగా క్రీడ దినోత్సవ, మరియు తెలుగు భాష దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ సుబ్బరాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని, ప్రతిభను వెలికితీసుకుని దేశానికి,సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షిస్తూ జాతీయ క్రీడా దినోత్సవం, మరియు భాష దినోత్సవం గిడుగు వెంకట రామ్మూర్తి గారి విశిష్టత తెలుగు యొక్క గొప్పతనాన్ని తెలుగు యొక్క మమకారాన్ని తెలుగులో ఉన్న తియ్యదనాన్ని తెలుగు భాష దినోత్సవం వేడుకలను ప్రత్యేక గా పాఠశాలల్లో కూడా తెలుగు భాషను కొనసాగించాలని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు ఆశీస్సులు తెలిపారుక్రీడాకారులను ప్రోత్సహిద్దాశీ క్రీడాస్ఫూర్తిని పెంపొందిద్దాం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం అని అని తెలిపారు పాఠశాలలో తెలుగు పండితురాలు సంపూర్ణను, పి.ఈటి ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సికిందర్ బాషా, జమీల్ ,నాయబ్ రసూల్,నజీబ్, చాంద్ బాషా, తెలుగు పండిట్ సంపూర్ణ,పాఠశాల పి.ఈటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన్ చంద్ క్రీడా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

### - క్రీడాకారులకు ధ్యాన్ చంద్ అకాడమీ డైరెక్టర్ షేక్ సుభాన్ భాష పిలుపు



కడప ఆగస్టు 29 కదిలించే వార్త

హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ క్రీడా స్ఫూర్తిని నేటి క్రీడాకారులు ఆదర్శంగా తీసుకుని దేశానికి మంచి పేరు తీసుకురావాలని ధ్యాన్ చంద్ క్రీడా అకాడమీ డైరెక్టర్, సీనియర్ హాకీ క్రీడాకారుడు అల్ హాజ్ షేక్ సుభాన్ భాష పిలుపునిచ్చారు.ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ధ్యాన్ చంద్ క్రీడా అకాడమీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేశారు. హాకీ క్రీడాకారులకు హాకీ స్టిక్స్ అందజేశారు.ఈ సందర్భంగా సుభాన్ భాష మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన ధ్యాన్ చంద్, ఎన్నో ప్రతికూల పరిస్థితులను అధిగమించి భారత హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి దేశానికి అనేక పతకాలు సాధించారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు సాగాలని సూచించారు.కడపలో రూ.8 కోట్లతో నిర్మించిన ఆస్ట్రోటర్ఫ్ హాకీ స్టేడియం గత రెండున్నరేళ్లుగా ప్రారంభానికి నోచుకోలేదని, వెంటనే ప్రారంభించి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హాకీ కోచ్ కళ్యాణ్, క్రీడాకారులు కీర్తి, ప్రదీప్, కమలాకర్, సుధీర్, జయకుమార్, రఫీఉద్దీన్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# గడువులోపు నోటీసుదారుల విచారణను పూర్తి చేయండి. నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 29 ఆగస్టు

తిరుపతి నియోజకవర్గంలోప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియ లో నోటీసులు అందుకున్న వారి విచారణ గడువులోపు పూర్తి చేయాలని 167- తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు. నగరంలోని 16, 33,34,35,44,వార్డు లు, తిమ్మనాయుడుపాలెం సచివాలయాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలను శనివారం సాయంత్రం తనిఖీ చేశారు. అలాగే ఓటరు సమర్పించిన ఆధారములను, ఓటరు ఇచ్చినటువంటి రసీదును, సదరు ఓటరుకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారంను, హాజరు పట్టికను, బిఎల్ఓ డిక్లరేషన్, విచారణ నివేదికను అన్నీ కూడా సక్రమంగా ఫైలింగ్ చేయాలని తెలిపారు. ఓటరుకు ఎందుకు నోటీసు వచ్చిందో వివరించాలని, వారి నుండి సంబంధిత డాక్యుమెంట్లను కలెక్ట్ చేసుకుని విచారణ పూర్తి చేయాలని ఏఈఆర్ఓ లను సూపర్వైజర్ లను బిఎల్ఓ లను ఆదేశించారు. విచారణ చేయు అధికారులు ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాల మేరకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్లు సేతు మాధవ్, రవి, ఎగ్జామినర్ రామచంద్రా రెడ్డి, సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# బిల్ కలెక్టర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం

### -ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ లోతేటి శివశంకర్ హామీ



తిరుపతి రూరల్ కదిలించే వార్త 29 ఆగస్టు

తిరుపతిలో ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని సంస్థ సీఎండీ లోతేటి శివశంకర్ హామీ ఇచ్చారు.ఈ చర్చల్లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరి బాబు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర, ఏపీ బిల్ కలెక్టర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పీవీ రమణ, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ. కుమార్ తో పాటు తొమ్మిది జిల్లాల బిల్ కలెక్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిల్ కలెక్టర్లు మాట్లాడుతూ, గత 13 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ సమస్యకు పరిష్కారం లభించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.సీఎండీ జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన సీఎండీ లోతేటి శివశంకర్ బిల్ కలెక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పటికే ప్రభుత్వంలోనూ, ఉన్నతాధికారులతోనూ చర్చలు జరిపినట్లు తెలిపారు. బిల్ కలెక్టర్ల సమస్యలకు సంబంధించి ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నామని, సాధ్యమైనంత వరకు సానుకూల నిర్ణయం తీసుకునేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రానున్న వారం నుంచి పది రోజుల వ్యవధిలో సమస్య పరిష్కారానికి యాజమాన్యం తరఫున కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ, సమస్యకు పరిష్కారం లభించే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇంధన శాఖ కార్యదర్శి విజయానంద్ తదితరులను సంఘం తరఫున ప్రతినిధి బృందం కలిసి సమస్యను వివరించనున్నట్లు చెప్పారు.దీర్ఘకాలంగా పనిచేస్తున్న వంద మందికి పైగా బిల్ కలెక్టర్లకు ఉపాధి కల్పించి, సంస్థలో విలీనం చేసి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రతినిధులు సీఎండీని కోరారు. సాధ్యమైన మేరకు సానుకూల నిర్ణయం తీసుకునేందుకు తాను కట్టుబడి ఉన్నానని సీఎండీ శివశంకర్ వారికి హామీ ఇచ్చారు. ఈ చర్చల్లో బిల్ కలెక్టర్స్ యూనియన్ నాయకులు రత్నశేఖర్, లలిత్కుమార్, కె. నరసింహులు, ఏఎస్ఎం శేషాద్రిరావు, సూర్యప్రసాద్, రమేశ్, కాజా ముద్దీన్, నూర్ మహమ్మద్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాలికామాత విగ్రహం విషయంలో హిందూ భక్తుల మనోభావాలను గౌరవించాలి

### -చంద్రగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా తీరుపై భక్తుల ఆవేదన



తిరుపతి రూరల్ కదిలించే వార్త 29 ఆగస్టు

చంద్రగిరి మండలంలోని బ్రహ్మంగారి కోనేరు సమీపంలో కాలికామాత పంచలోహ విగ్రహం లభ్యమైనట్లు సమాచారం వెలువడిన నేపథ్యంలో, ఆ విగ్రహానికి సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా తీరుపై హిందూ భక్తులు, స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని పలువురు పేర్కొన్నారు.హిందూ దేవతా విగ్రహాలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనే సమయంలో అక్కడి ఆచారాలు, సంప్రదాయాలు, భక్తుల మనోభావాలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ముఖ్యంగా దేవతా విగ్రహం వంటి పవిత్రమైన అంశానికి సంబంధించిన కార్యక్రమంలో పాదరక్షలు ధరించి పాల్గొనడం సరైన పద్ధతేనా? అనే ప్రశ్నను పలువురు భక్తులు లేవనెత్తుతున్నారు.ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు ఏ మతానికి చెందిన వారైనా సరే, అన్ని మతాల విశ్వాసాలు, ఆచారాలు మరియు భావోద్వేగాలను గౌరవిస్తూ వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ ఘటనపై సంబంధిత పార్టీ నాయకత్వం, అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సందర్భాల్లో అన్ని వర్గాల మనోభావాలను గౌరవించే విధంగా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# గండి క్షేత్రంలో శ్రావణ మూడో శనివారం భక్తుల సందడి

### -6 వేల మందికి అన్నప్రసాదం.. రూ.26.70 లక్షల ఆదాయం: ఈఓ విశ్వనాథ్







గండి ఆగస్టు 29 (కదిలించే వార్త):

ప్రసిద్ధ గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సి. విశ్వనాథ్ తెలిపారు. వేకువజామున 4.30 గంటల నుంచే భక్తులకు దర్శన సౌకర్యం కల్పించినట్లు చెప్పారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లలో తాగునీరు, ఉచిత ప్రసాదాలు, నిత్యాన్నదానం వంటి ఏర్పాట్లు చేసినట్లు ఈఓ తెలిపారు. శనివారం సుమారు 6 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు వెల్లడించారు.శ్రావణ మూడో శనివారం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, హెచ్ఎల్బీసీ చైర్మన్ జ్యోతిరెడ్డి, తొండూరు మండల ఇన్చార్జి భారత్రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజస్వామి ఆధ్వర్యంలో వారికి తీర్థప్రసాదాలు అందజేసినట్లు పేర్కొన్నారు.శనివారం ఒక్కరోజే వివిధ సేవల ద్వారా దేవస్థానానికి రూ.26,70,700 ఆదాయం వచ్చినట్లు ఈఓ సి. విశ్వనాథ్ తెలిపారు. లడ్డూ, పులిహోర ప్రసాదాల ద్వారా రూ.9,77,500, తాత్కాలిక హుండీల ద్వారా రూ.6,86,311, అర్జిత సేవలు, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.6,09,706, శాశ్వత నిత్యాన్నదాన విరాళాల ద్వారా రూ.2,29,643, తలనీలాలు, ఇతర సేవల ద్వారా రూ.1,67,540 ఆదాయం వచ్చినట్లు వివరించారు.శుక్ర, శనివారాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భజనలు నిర్వహించామని తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన దాతలు భక్తులకు అన్నదాన సేవలు అందించారని చెప్పారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు వెల్లడించారు.భక్తులకు సేవలందించడంలో పాలకమండలి చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, పాలకమండలి సభ్యులు, దేవాదాయ శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఏపీ గ్రామీణ బ్యాంకు సిబ్బంది, వేంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, వివిధ సేవా సంస్థలు సహకరించాయని ఈఓ సి. విశ్వనాథ్ తెలిపారు.

# పెద్ద రంగాపురం గ్రామంలో ప్రజలతో పోలీసుల ముఖాముఖి -- నేరాల నివారణపై అవగాహన

## - సైబర్ నేరాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి, క్రికెట్ బెట్టింగ్‌పై అప్రమత్తంగా ఉండాలి

పులివెందుల క్రైం కదిలించే వార్త ఆగస్టు 29

వై.ఎస్.ఆర్. కడప జిల్లా పోలీసు సూపరింటెండెంట్ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసు శాఖ గ్రామస్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో, పోలీసు సిబ్బందితో కలిసి పులివెందుల మండలం పెద్ద రంగాపురం గ్రామాన్ని సందర్శించి ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు పలు రకాల నేరాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులను నమ్మి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం లేదా ఓటీపీలను ఎవరికీ చెప్పవద్దని హెచ్చరించారు. ఇళ్లలో విలువైన వస్తువులు, నగదు, బంగారు ఆభరణాల భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రికెట్ బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి విక్రయాలు, వినియోగం లేదా బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతోనే నేరాల



నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన మరియు సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పుదుచ్చేరిలోని Achariya Balasiksha Mandir School వేదికగా నిర్వహించిన Dinamalar Student Edition -- PATTAM »Fly High... Shine in the World!' క్విజ్ పోటీ 2026--27 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.















ధర్మవరం, కదిలించే వార్త, ఆగస్టు 29 :ఈ సందర్భంగా క్విజ్ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో జ్ఞానతృష్ణను పెంపొందించడంతో పాటు పోటీతత్వం, ఆత్మవిశ్వాసం వంటి విలువలను నింపేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మంత్రివర్యులు పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను మరింతగా సానబెట్టుకుని, ఉన్నత లక్ష్యాలను సాధించి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు

# ఆగస్టు 30 న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ శే పల్లె ఉమా గారి 8 వర్ధంతి

## -భారీ ఎత్తున వర్ధంతి వేడుకలు

## -హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు

## -వర్ధంతి వేడుకలకు హాజరుకావాలని నియోజవర్గ ప్రజలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం



అనంతపురం /పుట్టపర్తి, కదిలించే వార్త ఆగస్టు :29పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల,బాలాజీ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు అమృతమూర్తి కీ శే పల్లె ఉమా గారి 8 వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా ద్వారా వెల్లడించారు.





రాప్తాడు మండలం ప్రసన్నాయన పంచాయతీ లోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పల్లె ఉమా గారి ఘాట్ వద్ద ఆగస్టు 30 ఆదివారం ఉదయం 10 గంటలకు పల్లె కుటుంబ సభ్యులు పల్లె ఉమా గారికి ముందుగా ఘన నివాళులు అర్పించనున్నారు. ఈ వర్ధంతి వేడుకలకు పుట్టపర్తి నియోజవర్గంలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు సంబంధించిన టీడీపీ ,బిజెపి ,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులతోపాటు ముఖ్యంగా నియోజవర్గ ప్రజలు అనంతపురం జిల్లాలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పల్లె అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజవర్గ ప్రజలను కోరారు. ఇదే ఆహ్వానంగా భావించి పల్లె ఉమా వర్ధంతి వేడుకలకు ప్రజలు ,పల్లె అభిమానులు మరియు నియోజవర్గ ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు.



# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కుబేర లక్ష్మీ పూజ









అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 28 : సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఆరువాలుగాగత ఆరువారాలుగా సప్త శనివారం వ్రతం జరుగుతుంది అందులో భాగంగా శ్రావణ పౌర్ణమి రోజు సాయంకాలం లక్ష్మీదేవికి ప్రీతికరంగా కుబేర లక్ష్మి పూజను సోమనాథ్ నగర్ లోని కోదండరామస్వామి దేవాలయంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమం దేవరకొండ బాలాజీ శర్మ ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమం జరిగినది అని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ తెలిపారు. మహిళలందరూ ఎరుపు రంగు వస్త్రం భక్తిశ్రద్ధలతో పూజను నిర్వహించారు. అనంతరం శుభంకరి వడిబియ్యం కార్యక్రమంలో భాగంగా 24 వ వారం లక్ష్మీ అమ్మవారికి సంప్రదాయబద్ధంగా ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ నారాయణ సేవ నిర్వహించారు .టి సి జయచంద్ర రెడ్డి మరియు వారి సతీమణి సరస్వతి అమ్మ ఆర్థిక సాయం అందించారుఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవ ,రాధిక, లలిత శ్యామల తదితరులు పాల్గొన్నారు. విన్నపం ఫోటోలు సాయంకాలం 6 నుండి7 గంటల మధ్యలో పంపగలము దయచేసి సహకరించవలసిందిగా కోరుచున్నాను

# పరిటాల వారి ఇంట రక్షాబంధన్ సందడి

## -తన సోదరులకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత

## - పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థకు రాఖీ కట్టిన సోదరి స్నేహలత

## -తన జీవితంలో సోదరుల సహకారాన్ని మరువలేనన్న సునీత





రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఆగస్టు 28 :



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంట.. రక్షా బంధన్ సందడి కనిపించింది. అనంతపురంలోని తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి రాఖీ పౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. తన సోదరులు ధర్మవరపు బాలాజీ, మురళీతో పాటు ఇతర సోదరులకు ఎమ్మెల్యే సునీత రాఖీలు కట్టారు. మిఠాయిలు తినిపించి తన ప్రేమను చాటుకున్నారు. సోదరులు ఎమ్మెల్యే సునీత పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే కార్యాలయ సిబ్బంది, నియోజకవర్గ ముఖ్య నాయకులు, అధికారులు, గన్ మెన్లకు రాఖీ కట్టారు. బ్రహ్మకుమారీలు పరిటాల సునీత నివాసంలో అందరికీ రాఖీలు కట్టారు. మిఠాయిలు పంచి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ కు వారి సోదరి పరిటాల స్నేహలత రాఖీ కట్టారు. పరిటాల శ్రీరామ్ కుమారుడు జూనియర్ పరిటాల రవీంద్రకు తన సోదరి అమైరా రవీంద్ర రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక ఎమ్మెల్యేగా, గతంలో మంత్రిగా రాజకీయాల్లో రాణిస్తున్నానంటే వెనుక ఎంతో మంది అన్నదమ్ముల సహకారం ఉందన్నారు. నాకోసం పనిచేస్తున్న వారిని, నా వెంట నడుస్తున్న వారిని ఎప్పటికీ మరువలేనని అన్నారు..



# రూరల్ మండలంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం.. ఎమ్మెల్యే పరిటాల సునీత

-రూ.80 లక్షలతో నిర్మించిన ఆసుపత్రులను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత

- పాపంపేట, కక్కలపల్లి కాలనీలో ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం

- గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిన పనులు కూడా మేము పూర్తి చేస్తున్నాం

- వాళ్ల లాగా మాటలు కాదు .. చేతల్లో చూపిస్తున్నాం... ఎమ్మెల్యే సునీత








రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఆగస్టు 28 :

అనంతపురం రూరల్ మండలంలోని కాలనీలలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో 80లక్షలతో నిర్మించిన ఆసుపత్రి భవనాలను ఆమె ప్రారంభించారు. కక్కలపల్లి కాలనీలో 38లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్) ను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం పాపంపేటలోని బసవతారక నగర్ లో 42లక్షల ప్రధానమంత్రి ఆయుస్మాన్ (అభిమ్) నిధులతో నిర్మించిన ఆసుపత్రికి కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,



అధికారులు పాల్గొన్నారు. రెండు కాలనీల్లోనూ ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం లభించింది. ఆస్పత్రుల ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే సునీత అక్కడ బీపీ, షుగర్ వంటి పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ప్రతి ప్రాంతంలో కూడా స్థానికంగానే ప్రజలకు వైద్య సహాయం అందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆసుపత్రులను ప్రారంభించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో వీటి నిర్మాణాలు ఆగిపోయినప్పటికీ తాము వాటిని కొనసాగించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పూర్తి చేశామన్నారు. ఈ 2ఏళ్లలో ఈ 2పంచాయతీలలో 6కోట్ల నిధులతో అభివృద్ధి చేశామని వివరించారు. అనంతపురం రూరల్ మండలంలో ఈ 2ఏళ్ళల్లో సుమారుగా 100కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసామని వివరించారు. 40కోట్లతో జల్ జీవన్ మిషన్ కింద రూరల్ మండల పరిధిలోని ప్రతి కాలనీకి తాగునీరు అందించాలని పనులు చేపట్టారన్నారు. అయితే వీటికి బిల్లులు పెండింగ్లో ఉండటంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వాటిని విడుదల చేసేలా కృషి చేశామన్నారు. వచ్చే వేసవిలో గా ప్రతి ఇంటికి తాగునీరు అందించే విధంగా ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. అధికారంలో ఉండగా ఏమీ చేయలేని కొంతమంది అసమర్ధులు... ఇప్పుడు మాటలు చెబుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజల కోసం ఈ రెండేళ్లలో ఎంత చేసామన్నది ఒకసారి గుర్తించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కటి పూర్తి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



# యల్లనూరు మండలంలో రెండో రోజు కొనసాగిన జేసీ ప్రభాకర్ రెడ్డి పర్యటన

-కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ.. ప్రజలతో మమేకం.. టీడీపీ అండగా ఉంటుందనే భరోసా





తాడిపత్రి, కదిలించే వార్త, ఆగస్టు 28 :

యల్లనూరు మండలంలో టీడీపీ సీనియర్ నాయకులు లిజేసీ ప్రభాకర్ రెడ్డిలి రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా లినిర్జంపల్లి, దంతలపల్లి, సింగవరం, కొత్తపల్లి, వెంకటాంపల్లి, కల్లూరులి తదితర గ్రామాల్లో పర్యటిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను కలుసుకున్నారు.అలాగే ఆయా గ్రామాల్లో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలతో మాట్లాడి వారికి ధైర్యం కల్పించారు.జేసీ ప్రభాకర్ రెడ్డి పర్యటనతో యల్లనూరు మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నెలకొంది. లితెలుగుదేశం పార్టీ తమకు అండగా ఉందని, కార్యకర్తల కుటుంబాలకు జేసీ ప్రభాకర్ రెడ్డి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారనే ధీమాలి నాయకులు, కార్యకర్తల్లో వ్యక్తమైంది.గ్రామాల్లో ప్రజలతో నేరుగా మమేకమవుతూ, కార్యకర్తల కుటుంబాలను పరామర్శిస్తూ జేసీ ప్రభాకర్ రెడ్డి కొనసాగిస్తున్న పర్యటనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు.











# రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన నాయకులు





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 29 :

నగరంలోని వీ= ఫంక్షన్ హాల్ నందు జరిగిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు కుమారుడు, గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్

# వంకర టింకర వసీం మాటలు ఎవరు నమ్మరు

-ఇంకా ఎన్నిరోజులు ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతావ్ వసీం

- మాజీ మేయర్ వసీం వ్యాఖ్యలపై టిడిపి నేతలు ఆగ్రహం

- త్వరలోనే వసీం అవినీతి అక్రమాలు బయటికి వస్తాయన్న టిడిపి నాయకులు




అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 29 :

మేయర్ గా ఉన్నప్పుడు అలాగే పదవి దిగిపోయినా సరే ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతూనే ఉంటావా వసీం అంటూ అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు ఎద్దేవా చేశారు. మాజీ మేయర్ వసీం చేసిన వ్యాఖ్యల మీద వారు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, కడియాల కొండన్న, పరమేశ్వర్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహాలు మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఒకేరోజు 6 కోట్ల 84 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో వైసిపి నాయకులకు కళ్లు కుట్టాయన్నారు. అందుకే మాజీ మేయర్ వసీం ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ తీసుకొచ్చి చదివారని విమర్శలు చేశారు. అసలు అధికారంలో ఉండగా ఏ రోజైనా నగరాభివృద్ధి గురించి పట్టించుకున్నారా అని నిలదీశారు. 23 వేల మెజారిటీతో గెలిచి గతంలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి పై నిత్యం ఏదో ఒక బురద జల్లుతూనే ఉన్నారని మండిపడ్డారు. చేతనైతే అభివృద్ధిలో సహకారం అందించాలి కానీ ఇలాంటి విమర్శలు ఏంటని ప్రశ్నించారు. మీ హయాంలో తల్లికి వందనం, పింఛన్లు ఇవ్వమంటే పేదవారికి నాలుగు చక్రాల వాహనం ఉందని, నాలుగు విద్యుత్ మీటర్లు ఉన్నాయంటూ సంక్షేమ పథకాలు ఎగ్గొట్టిన చరిత్ర మీద అన్నారు. ఈరోజు అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేసి ధైర్యంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అసలు మీ హయాంలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బులు వసూళ్లు చేసింది నువ్వు కాదా అని నిలదీశారు. త్వరలోనే అవన్నీ బయటికి వస్తాయన్నారు. అలాగే డంపింగ్ యార్డ్ లో 26 కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడినట్లు విజిలెన్స్ నివేదిక కూడా వచ్చిందని అందులో మొదటి ముద్దాయి నువ్వేనన్నారు. ఇలాగే అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తూ నిత్యం ఏదో ఒక విమర్శలు చేస్తుంటే ప్రజలే మీకు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు.

# సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా శిల్పారామం వద్ద హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 29 :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం పర్యటన నేపథ్యంలో శిల్పారామం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పలు సూచనలు అందజేశారు.





Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710